
# జుట్టుకు రంగు వేస్తున్నారా




ఈ ఫ్యాషన్ ప్రపంచంలో స్టైలిష్‌గా ఉండాలని చాలామంది జుట్టుకు కలర్ వేస్తారు. కానీ కొంతమంది వాళ్ల తెల్లజుట్టును దాచిపెట్టుకోవడానికి కలర్ వేస్తారు. జుట్టు నల్లగా ఉండటం కంటే డిఫరెంట్‌గా కలర్‌లో ఉండటానికే ఇష్టపడుతున్నారు. ట్రెండ్ మారేకొద్ది యువత కూడా కొత్త కొత్త ఫ్యాషన్ ఫాలో అవుతున్నారు. జుట్టుకు కలర్ వేయడం చేసి బ్యూటీ పార్లర్‌కు వెళుతుంటారు. అయితే జుట్టుకు కలర్ వేయడం అందంగా కనిపించవచ్చు. కానీ ఈ రంగుల వల్ల చాలా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయట. ఈ కలర్స్‌లో ఉండే రసాయనాల వల్ల జుట్టు దెబ్బతింటుందని తెలిసిన రంగు వేయడానికే ఇష్టం చూపిస్తున్నారు. మరి మీరు కూడా జుట్టుకు రంగు వేసుకుంటున్నారా.. అయితే ఈ విషయాలు ముందు తెలుసుకోండి. జుట్టుకు రంగు వేసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్యాచ్ టెస్ట్ చేసుకున్న తర్వాతే కురులకు రంగు వేయాలి. దీనికోసం ముందే చేతి మీద రంగు రాసి పదినిమిషాలు చూడాలి. ఎలాంటి ఎఫెక్ట్ చూపించకపోతే జుట్టుకు వేసుకోవచ్చు. జుట్టుకు వాడే రంగుల్లో అమ్మోనియా, ప్రోస్టియన్, గ్లైకోల్, పిపిడి వంటి రసాయనాలు ఉన్నాయి. వీటివల్ల అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రసాయనాలు చర్మానికి తగలడం వల్ల జుట్టు కుదుళ్ల నుంచి దెబ్బతింటుంది. జుట్టు పొడిబారిపోయి, బలహీనపడుతుంది. రంగు కళ్లలోకి పోకుండా జాగ్రత్త వహించాలి. ఇందులోని రసాయనాల వల్ల కళ్లు పోయే ప్రమాదం కూడా ఉంది. జుట్టుకు వేసే రంగును కేవలం లిమిట్ మాత్రమే వేసుకోవాలి. ఎక్కువగా వేసుకుంటే క్యాన్సర్, ఆస్తమా వచ్చే ముప్పు ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులోని రసాయనాల వల్ల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు, జుట్టు బలహీన పడటం, విపరీతమైన తలనొప్పి వంటివి వస్తాయి. జుట్టుకు రంగు వేసిన రోజే షాంపూతో తలస్నానం చేయవద్దు. తర్వాత రోజు తలస్నానం చేయండి. ఎక్కువసార్లు తలస్నానం చేయకుండా వారానికి రెండు సార్లు మాత్రమే తలస్నానం చేసేలా ప్లాన్ చేసుకోండి. అలాగే వాటర్‌లో క్లోరిన్ లేనట్లు చూసుకోండి. లేదంటే కలర్స్‌లోని రసాయనాలు, క్లోరిన్ తలస్నానం చేసినప్పుడు రెండు కలిసి జుట్టును వేరే రంగులోకి మార్చేస్తుంది. జుట్టుకు రంగు వేసుకున్న తర్వాత వేడినీటితో అసలు స్నానం చేయకూడదు. అవసరమైతే గోరువెచ్చని నీటితో చేయవచ్చు. కానీ చల్లనినీటితోనే తలస్నానం చేయడానికి ప్రయత్నించండి.

# బీపీని కంట్రోల్ చేసుకోవాలి అనుకుంటున్నారా?



బీపి పెరిగితే స్ట్రోక్, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలు వస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యలు రావద్దు అంటే ముందుగా చేయాల్సిన పని బీపీని కంట్రోల్ లో ఉంచుకోవాలి. బీపి పెరగడానికి చాలా కారణాలు ఉంటాయి. అందులో మరీ ముఖ్యంగా లైఫ్‌స్టైల్ చేంజ్ చేయడం, సరైన డైట్ లేకపోవడం వంటి ఎన్నో కారణాలు ఉంటాయి. వీటన్నింటిని కంట్రోల్ చేస్తూ కొన్ని రకాల వ్యాయామాలు చేయడం వల్ల మీ బీపీ తగ్గుతుంది. అయితే ఒకసారి మీ బీపీ కంట్రోల్ అవడానికి ఎలాంటివి పాటించాలో చూసేయండి.బరువులు ఎత్తితే మీ బీపీ కచ్చితంగా కంట్రోల్ అవుతుంది. వాస్తవానికి బరువు ఎత్తిత్తే బీపి పెరుగుతుంది. కానీ ఇలా చేస్తే ఫిట్ గా ఉంటారు. సో బీపీ లెవల్స్ మెరుగు అవుతుంటాయి. కానీ ఈ బరువులను ఎత్తేవిషయంలో ట్రైనర్స్ పర్యవేక్షణలోనే జరగాలి అంటున్నారు నిపుణులు. మరో విధంగా అంటే ట్రెడ్‌మిల్, పెడల్ పుషింగ్ కూడా చేయవచ్చు. జిమ్‌కి వెళ్ళేవారు వీటిని ఫాలో అవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. బీపీ నుంచి మాత్రమే కాదు మరిన్ని సమస్యల నుంచి మీకు ఉపశమనం లభిస్తుంది.. జిమ్ కు వెళ్లకపోతే ఇంట్లో కూడా బరువులు ఎత్తవచ్చు. దీని వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. ఎత్తైన ప్రదేశాలు, కొండ ప్రాంతాలను ఎక్కడం వల్ల ఏదో తెలియని ఎక్సైట్ మెంట్ ఉంటుంది. హైకింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల బీపి 10 పాయింట్స్ తగ్గుతుంది అంటున్నారు నిపునులు. అందుకే కాస్త ఎత్తైన ప్రదేశాలు ఎక్కడం, కొత్తవి తెలుసుకోవడం వంటి ఉత్తేజమైన పనులు చేస్తుండాలి. అప్పుడు మైండ్ యాక్టివేట్ లో ఉంటుంది.సైక్లింగ్ కూడా బీపిని కంట్రోల్ చేస్తుంది. రోజులో ఓ 30 నిమిషాలు సైక్లింగ్ చేయడం వల్ల చాలా సమస్యల నుంచి బయటపడవచ్చు. అందులో ఒకటి బీపి కంట్రోల్ అవుతుంది.ఈ సైక్లింగ్ వల్ల బీపీ తక్కువ అవుతుంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా దీన్ని ప్రతి రోజు పాటించండి. నడక వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉంటాయి. మార్నింగ్ వాక్ వల్ల ఎన్నో సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దీని వల్ల చాలా లాభాలు ఉంటాయి. మరీ ముఖ్యంగా రక్తనాళాలు మెరుగ్గా పనిచేస్తాయి. దీంతో రక్తప్రవాహం బెటర్ గా జరుగుతుంది. హైబీపిని కంట్రోల్ చేయడంలో మీకు వాకింగ్ చాలా సహాయం చేస్తుంది అంటున్నారు నిపుణులు. అందుకే ప్రతి రోజు ఒక అరగంట సేపు వాకింగ్ చేస్తే సరిపోతుంది. లేదంటే రోజులో 3 సార్లు 10 నిమిషాల చొప్పున నడిచినా సరే మంచి ఫలితాలను పొందవచ్చు అంటున్నారు నిపుణులు.

## వెనక్కి నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు



నడక ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ ఉదయాన్నే వాకింగ్ చేయడం వల్ల ఫిట్‌గా ఉండటంతో పాటు మెంటల్‌గా కూడా స్ట్రాంగ్‌గా ఉంటారు. ఏదైనా పార్క్‌కు పోయినప్పుడు ఎవరైనా కొత్తగా ఎక్సర్‌సైజ్ చేస్తే మనం చూసి నవ్వుకుంటాం. ఈ మనుషులు ఏంటి డిఫరెంట్‌గా ఉన్నారని అనుకుంటాం. వాళ్లు చేసే ఎక్సర్‌సైజ్‌లు మనకి తెలియక మనం అలా భావిస్తాం. కానీ అవి ఆరోగ్యానికి మంచిదని అందరూ నవ్వుకున్న వాటిని చేయడం మానరు. అయితే కొందరు వాకింగ్ ముందుకు కాకుండా వెనక్కి చేస్తుంటారు. ఇలాంటి వాళ్లను మీరు చూసే ఉంటారు. అయితే సాధారణంగా వాకింగ్ అంటే ముందుకు నడుస్తారు. ఇలా ముందుకు కాకుండా వెనక్కి నడవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కష్టమైన కొందరు వెనక్కి నడుస్తారు. మరి ఇలా వెనక్కి నడవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఈరోజు తెలుసుకుందాం. ముందుకు వంద అడుగులు నడిస్తే ఎంతో.. వెనక్కి ఒక్క అడుగు వేస్తే అన్ని బెనిఫిట్స్. సాధారణ వాకింగ్ కంటే వెనక్కి నడవడం వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చు అవుతాయి. దీనివల్ల తొందరగా బరువు తగ్గుతారు. అలాగే వెన్నునొప్పి, ఆర్థరైటిస్, మోకాళ నొప్పులు తగ్గుతాయి. రివర్స్‌లో నడవడం వల్ల గుండెకు వేగంగా రక్తాన్ని పంపిస్తుంది. దీంతో శరీర భాగాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రక్తం సరఫరా అవుతుంది. రివర్స్‌లో నడవడం వల్ల కాళ్లకు శక్తి పెరుగుతుంది. మోకాలి గాయాల నుంచి కూడా తొందరగా కోల్కోవచ్చు. రోజూ ఒక పదినిమిషాల పాటు వెనక్కి నడిస్తే ఎముకలు, కండరాలు బలంగా తయారవుతాయి. అలాగే శరీరంలో జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. వెనక్కి నడవడం వల్ల బాడీ ఫిట్‌గా ఉండటంతో పాటు మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇంద్రియాలను పదునుపెట్టి మానసిక, శారీరక సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది. వెన్నునొప్పితో బాధపడుతున్నవాళ్లకి రివర్స్ వాకింగ్ మంచి ఫలితాలను ఇస్తుంది.

# ఒక్క పండుతో ఎనర్జిటిక్‌గా ఉంటారు



నేటి కాలంలో ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని కొందరు అభిప్రాయ పడుతుంటారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఎంత కష్టపడి డబ్బులు సంపాదించినా అనారోగ్యాల పాలైతే ఉన్నవన్నీ ఖర్చవుతుంటాయి.అందువల్ల ఉద్యోగం, వ్యాపారంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా ఒక భాగమేనంటున్నారు. ఇలాంటి తరుణంలో మనిషి ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారం తీసుకోవాలి. ప్రస్తుతం కాలంలో మనుషులు టైంతో పోటీ పడుతున్నారు. దీంతో ఆహారంపై శ్రద్ధ వహించడం లేదు. గంటల కొద్దీ విధుల్లో మునిగిపోవడంతో సమయం ఉండడం లేదు. దీంతో షార్ట్ కట్ ఫుడ్ అంటే జింక్ ఫుడ్ ను తీసుకుంటూ తక్షణ శక్తిని పొందుతున్నారు. కానీ ఇలా చేయడం వల్ల భవిష్యత్ లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే ఇలాంటి వారు విటమిన్స్, ఐరన్ లభించే కొన్ని ఫ్రూట్స్ తీసుకోవడం మంచిదని కొందరి వైద్యుల సూచన. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు ఎటువంటి అనారోగ్యాలను దరి చేరకుండా కాపాడుతాయని వారి అభిప్రాయం. వీటిలో ఓ పండు తినడం వల్ల పురుషుల్లో ఎనర్జి అధికంగా వస్తుంది. దీనిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహంగా ఉంటారు. ఇందులో విటమిన్స్ తో పాటు ఐరన్ అధికంగా లభిస్తుంది. మరి ఆ పండు ఏదంటే? ఉద్యోగ విధులతో పాటు ఇంటి బాధ్యతలను మోసేవారు కూడా పురుషులే. దీంతో వీరు ఎప్పటికీ ఎనర్జీతో ఉండాలి. అప్పుడే అనుకున్న పనులు సమయానికి పూర్తవుతాయి. ఏ చిన్న నిర్లక్ష్యంగా ఉన్న మొదటికే మోసం అవుతుంది. ముఖ్యంగా పురుషులు రోజంతా విధుల కారణంగా ఎంత బిజీ ఉన్నా సాయంత్రం భాగస్వామితో సరదాగా ఉంటేనే పరిపూర్ణ జీవితం అంటారు. ఇందుకోసం ఎనర్జీతో ఉండాలి. ఎక్కువ శక్తి ఇచ్చే పండ్లను తీసుకోవాలి. ఖర్జురను నేరుగా కాకుండా పాలతో మరిగించి ఉదయం లేదా రాత్రి పడుకునే ముందు తినొచ్చు.

# ఈ మూలికల వల్ల బ్రెయిన్ సూపర్ షార్ప్ అవుతుంది



తీసుకుంటున్న ఆహారం, మారుతున్న జీవన శైలి వల్ల చాలామంది మెమరీ లాస్, బ్రెయిన్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇక చాలా మందికి అరె ఇప్పుడే ఒక వస్తువును ఎక్కడో పెట్టాం కదా.. ఏమైంది? అప్పుడే మర్చిపోయామా? అనేవారు ఎక్కువ ఉన్నారు. మీకు కూడా చాలా సార్లు ఇలా జరిగిందా? అంటే బ్రెయిన్ సరిగ్గా పనిచేయడం లేదన్నమాట. బ్రెయిన్ సరిగ్గా వర్క్ చేయాలంటే వాటికి కొన్ని పోషకాలను అందివ్వాలి. అలా చేస్తేనే బ్రెయిన్ చురుగ్గా మారుతుంది. మిమ్మల్ని చురుగ్గా థింక్ చేసేలా మారుస్తుంది. అయితే బ్రెయిన్ చురుగ్గా పనిచేయాలంటే ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే కొన్ని మూలికలు, సుగంధ ద్రవ్యాలను తీసుకుంటే సరిపోతుంది. వీటన్నింటిని డైట్ లో చేర్చుకోవడం వల్ల బ్రెయిన్ షార్ప్ అవుతుంది. మరి అవేంటో కూడా ఓ సారి చూసేయండి. పసుపు:దీని గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇది ఎన్నో సమస్యలకు చెక్ పెడుతుంది. ఆయుర్వేదంలో ఎన్నో సమస్యలకు పరిష్కారంగా పసుపును వాడుతున్నారు. ఇందులో ఉండే కర్క్యుమిన్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చాలా సమస్యలకు చెక్ పెడతాయి. దీనిని మనం డైట్‌లో యాడ్ చేసుకుంటే బ్రెయిన్ ఫంక్షన్స్ మెరుగు అవుతాయి. దీంతో పాటు అల్జీమర్స్ సమస్యలు కూడా చాలా వరకు దూరం అవుతాయి. అందుకే వీటిని ప్రతి వంటలో కూడా ఉపయోగించాలి అంటారు నిపుణులు.గోతు కోలా:ఈ ఆకులు చాలా మందికి తెలియవు. కానీ ఆయుర్వేదంలో వీటికి ప్రత్యేకమైన స్థానం ఉంది. వీటికి బ్రెయిన్ హెల్త్‌ని కాపాడే గుణాలు ఎక్కువ ఉంటాయి. ఈ ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుందట. దీంతో పాటు బ్రెయిన్ షార్ప్ గా పని చేస్తుందట. గోతుకోలాని తీసుకోవడం వల్ల అల్జీమర్స్ /వంటి ఎన్నో సమస్యలకు కూడా చెక్ పెట్టవచ్చు.అశ్వగంధ:అద్భుతమైన మూలిక అశ్వగంధ. దీన్ని వాడటం వల్ల మతిమరుపు వంటి సమస్యలు దూరం అవుతాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు బ్రెయిన్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇది ఆయుర్వేద షాపుల్లో దొరుకుతుంది. ఒకసారి ట్రై చేయండి. ఎందుకంటే ఇందులో ఎన్నో అద్భుత గుణాలు ఉన్నాయని..దీన్ని తీసుకుంటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుందని, బ్రెయిన్ హెల్త్ మెరుగు అవుతుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110